తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
23 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :

# అక్టోబర్ 6 లోపు మైనార్టీ కుటుంబాలకు ఆర్థిక భరోసా దరఖాస్తులు సమర్పించాలి

## జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జె.రంగా రెడ్డి

**పెద్దపల్లి,సెప్టెంబర్ 22(జనంసాక్షి) :** అక్టోబర్ 6 లోపు మైనార్టీ కుటుంబాలకు ఆర్థిక భరోసా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జె.రంగా రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేద మైనారిటీ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం కొరకు ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన, రేవంతన్న కా సహారా అనే పథకాలను ప్రభుత్వం ప్రారంభించింది. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పథకం కింద పేద మైనారిటీ (ముస్లిం, సిక్, బుద్ధిష్టు, జైన్స్, పార్సి) లకు 50 వేల రూపాయలు, రేవంతన్న కా సహారా యోజన పథకం కింద ఫకీర్ , దూదెకులు, పేద ముస్లిం అభివృద్ధికై మోపెడ్ లు, బైకులు, ఈ-బైక్ లో కొరకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించనున్నారని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని అర్హులైన మైనారిటీ అభ్యర్థులు హెచ్ టి టి పి ఎస్/టి జి ఓ బి ఎం ఎంఎస్ /సీగ్.గొ ఇన్ ద్వారా అక్టోబర్ 6 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారుడి ఆధార్ కార్డు, రేషన్ కార్డు చిరునామా రుజువుగా తప్పనిసరిగా జత పరచాలని అన్నారు. దరఖాస్తుదారుడి వయో పరిమితి 21 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండాలని, ఒక సంవత్సరంలో ఒకరికి మాత్రమే ఆర్థిక సహాయం ఇవ్వబడుతుందని, గత 5 సంవత్సరాల నుంచి టి.జి.ఎం.ఎఫ్.సి నుంచి ఆర్థిక సహాయం తీసుకున్నవారు అర్హులు కాదని అన్నారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పథకం కింద దరఖాస్తు చేసుకునే మహిళ అభ్యర్థులు తప్పనిసరిగా 5వ తరగతి ఉత్తీర్ణత ఆ పై చదివి ఉన్నవారు అర్హులని, జిల్లాలోని అర్హులైన మైనారిటీ అభ్యర్థులు గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి దోహద పడుతుంది



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (జనంసాక్షి)** ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ఫిర్యాదుదారుల నుంచి దంఖాస్తులను స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం అర్జిలు మొత్తం 110 వచ్చాయి. అర్జిదారులకు న్యాయం చేసి తిరిగి అర్జి పెట్టుకోకుండా పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ సంస్కృతికి ప్రతీక,మన ఆత్మగౌరవాన్ని

# ప్రపంచానికి చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ

## పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమత రెడ్డి



**పెద్దపల్లి,సెప్టెంబర్ 22(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణంలోని 3వ వార్డు లో మహిళలతో చిన్న బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు డాక్టర్ మమతా రెడ్డి తెలంగాణ సంస్కృతికి ప్రతీక, మన ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని 3వ వార్డు లో మాజీ కౌన్సిలర్ లేశెట్టి బిక్షపతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చిన్న బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న డాక్టర్ మమతా రెడ్డి మాట్లాడుతూ తీరొక్క పూలను అందంగా పేర్చి, ఆటపాటలతో పూలనే పూజించే అపురూప వేడుక మన బతుకమ్మ పండగ. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిక్షపతి, ముత్యం లక్ష్మణ్ గౌడ్, మహిళలు లెసెట్టి అనిత, సంధ్య, లత, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్ లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

### గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్



**పెద్దపల్లి,సెప్టెంబర్ 22(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో సోమవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అన్నారు. ఆరోగ్య పరిరక్షణపై ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకోవాలని, విధి నిర్వహణలో మానసిక ఒత్తిడికి గురయ్యే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరూ తరచూ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరంలో ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి వారిచే గుండె సంబంధిత పరీక్షలైన 2డి ఎకో, ఈసీజీతో పాటు బీపీ, షుగర్ కు సంబంధించిన పరీక్షలను గుండె వైద్య నిపుణులు, జనరల్ మెడిసిన్ డాక్టర్ లు నిర్వహించారు. శ్రీ విరాజ్ ఆసుపత్రి, పెద్దపల్లి వారిచే ఉచిత దంత పరీక్షలు, విద్యార్థినీ విద్యార్థులకు మహిళా డాక్టర్ చే పరీక్షలు, శరత్ మాక్స్ విజన్ వారిచే కంప్యూటర్ తో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి సుమారుగా 350 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ రజినీ దేవి, పూదరి దత్తాగౌడ్, డా.రాజ్ కుమార్, డా.విష్ణు చంద్రిక, ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి ప్రతినిధి గజవెల్లి గణేష్, ప్రిన్సిపాల్ విజయ్ పాల్గొన్నారు.

# ఎడపల్లి మండల నూతన కమిటీ తీరుపై అసంతృప్తి..

### ○ ఎమ్మెల్యే మెప్పుకోసం నానా తంటాలు.. ○ కొమ్ముకాస్తున్న కొంతమంది ప్రజాప్రతినిధులు

**ఎడపల్లి, సెప్టెంబర్ 22 (జనంసాక్షి) :** ఎడపల్లి మండలంలో నూతన ప్రెస్ క్లబ్ అంటూ ఏర్పాటు చేసుకున్న కమిటీ తీరుపై కొంతమంది పత్రికా విలేకరులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి అర్హత లేకపోయినప్పటికీ కమిటీని ప్రకటించుకోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. అయితే కొంత మంది ప్రజాప్రతినిదులు సైతం తమ ఉనికిని కాపాడుకునేందుకు నూతన కమిటీ సభ్యులకు వత్తాసు పలకడం కోసం మెరుపు. ప్లాట్ల పేరుతో ఇతర విలేకరులను మభ్యపెట్టి వారిపై ఒత్తిడి తీసుకుని వచ్చి నూతన కమిటీని ఏర్పాటు చేశారనే ఆరోపణలు మండలంలో జోరుగా సాగుతున్నాయి. ఇందుకు ప్రధానంగా ఓ బడా ప్రజాప్రతినిధి తన స్నేహితుని కోసం నానా తంటాలు పడుతున్నారనే ఆరోపణలు సైతం జోరుగా వినిపిస్తున్నాయి. అందులో భాగంగా ఏకంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని సైతం తప్పుదోవ పట్టించి ఎలాంటి అర్హత లేని విలేకరుల జాబితాను సార్ వద్దకు తీసుకెళ్లి వీరే అసలైన విలేకరులంటూ నమ్మించడంను మండలం లో గుర్తింపు పొందిన విలేకరులు జీర్ణించు కోలేకపోతున్నారు. రానున్న ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ఓటు బ్యాంకు కోసం తమ స్నేహమనే హస్తాన్ని జాపి ఓట్లు దండుకోవచ్చనే ఆలోచనలో సదరు ప్రజాప్రతినిధులు నూతన కమిటీకి వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణలు సైతం జోరుగా వినిపిస్తున్నాయి. నూతన కమిటీలో గుర్తింపు లేని వారికి సైతం ప్రధాన ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు అక్రిడేషన్ జర్నలిస్టులకు ఎలాంటి ప్రాధాన్యత లేకపోవడం సిగ్గుచేటని మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాంటి కమిటీలకు నాయకులు వత్తాసు పలకడంలో మతలబు ఏమిటో ప్రతి ఒక్కరికి తెలిసిందేనని అనుకుంటున్నారు. కేవలం ప్లాట్ల బూచి చూపించి అనర్హులతో అర్హులయిన విలేకర్ల నోళ్లు మూపించే విధంగా సదరు ఓ చానల్ విలేఖరి అని చెప్పుకునే వ్యక్తి ఆడుతున్న నాటకమని ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే అయినప్పటికీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని ఎదురించి ఆయన దృష్టిలో చెడు కాకూడదనే భావనతో అక్రిడేషన్ జర్నలిస్టులు స్తబ్ధంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. కమిటీ ఏర్పడితే అక్రిడేషన్ జర్నలిస్టులకు సముచిత న్యాయం దక్కాల్సి ఉండగా కేవలం తమ వర్గంకు చెందిన ఎలాంటి అర్హత లేకపోయినా వారికి పదవులను అప్పజెప్పి మిగతా వారిని డమ్మీలుగా ఉంచడంను సైతం అక్రిడేషన్ జర్నలిస్టులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. వారికి నచ్చినట్టు ఉంటే పత్రిక లేకపోయినప్పటికీ, యూట్యూబ్ అయినప్పటికీ ప్రెస్ క్లబ్ లో చోటు కల్పించడం వారి ఇష్టారాజ్యానికి పరాకాష్టగా మారిందని స్పష్టంగా చెప్పవచ్చు. మచ్చులేని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిపై ఉన్న అభిమానంతోనే కొంతమంది విలేకరులు నూతన కమిటీకి వత్తాసు పలుకగా మరి కొంతమంది తమకు ప్లాట్లు ఇప్పిస్తే చాలు అంటూ వారికి జేజేలు కొట్టడం కొస మెరుపుగా చెప్పవచ్చు. అయితే ఈ విషయంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చొరవ తీసుకొని అసలు మండలంలో నిజమైన విలేకరులు ఎవరు... ప్రభుత్వం గుర్తించిన విలేకరులు ఎంతమంది... గుర్తింపు లేని విలేకరులు ఎవరు అనే అంశంపై విచారణ చేపడితే ఈ నకిలీల బెడద తప్పుతుందని అటు నాయకులు ఇటు అధికారులు లోలోపల అనుకుంటున్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్పందించాలని మండల ప్రజలు సైతం కోరుతున్నారు.

## రాజన్న ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు



వేములవాడ(జనంసాక్షి): వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శరన్న వరాత్రి ఉత్సవాలు సోమవారం భక్తి శ్రద్ధలతో ఆరంభమయ్యాయి. ఈ సందర్భ ంగా ఆలయంలో పుణ్యావచనంతో కార్యక్ర మాలు ప్రారంభమయ్యాయి. అమ్మవారు శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమి చ్చారు. అమ్మవారికి అభిషేకం, సతీసమేత పూజ, పరివార దేవతలకు అభిషేకాలు, గాయత్రి హవనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అంతేకాకుండా, సుహాసిని పూజ, గ్రామ సేవలు కూడా ప్రారంభమయ్యాయి. భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో రద్దీగా మారింది.

## ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది విజయదశమి ఉత్సవాలు



వేములవాడ గ్రామీణం (జనంసాక్షి):వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో ఆర్ఎస్ఎస్ (రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా విజయదశమి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న పురాణం రాము మాట్లాడుతూ గత వందేళ్ల క్రితం స్థాపించబడిన ఆర్ఎస్ఎస్ అనేక సేవా కార్యక్రమాలతో భారతమాత సేవలో నిత్యం కదులుతోంది అన్నారు. దేశ సేవకై అనేకమంది స్వయంసేవకులు తమ వ్యక్తిగత జీవితాలను త్యజించి భరతమాత సేవలో నిమగ్నమయ్యారు. రానున్న విజయద శమి రోజుతో ఆర్ఎస్ఎస్ 100 ఏళ్లను పూర్తి చేసుకుంటున్న సందర్భంలో ప్రపంచవ్యాప్తంగా ప్రతి స్వయంసేవకుడు సేవా కార్యక్రమాల్లో తప్పక పాల్గొనాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప మండల ప్రముఖ్ బారాజు కిషన్ రెడ్డి, ప్రచారక్ సాయిరాం, శిశుమందిర్ సంచలన సమితి సభ్యులు ఘర్షకుర్తి వెంకటేశ్వర్లు, బౌద్ధిక్ ప్రముఖ్ మ్యాన ప్రసాద్, మంద రాజేందర్, సింగర వేణి హరీష్, ప్రశాంత్, మహేందర్, మంద ఆంజనేయులు, నితీష్ తదితర ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ

### ఇంటర్మీడియట్ ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ డి.ఒడ్డెన్న



సదాశివనగర్ సెప్టెంబర్ 22 (జనం సాక్షి) విద్యార్థులు ప్రార్థన సమయంలో విద్యార్థులు పూర్తిస్థాయిలో హాజరయ్యే విధంగా చూడా లని హైదరాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, ఉమ్మడి (నిజామాబాద్, కామారెడ్డి) జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఒడ్డన్న అన్నారు. సోమ వారం సదాశివనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యా ర్థుల ఉపాధ్యాయుల హాజరు వివరాలను పరిశీలించారు. కళాశాలలో %ఖీ=ూ% గురించి హెచ్ ఆర్ ఎం ఎస్ డాటా గురించి విద్యార్థుల యొక్క హాజరును పరిశీలించి కళాశాల ఆవరణ తరగతి గదులను చూశారు. యూనిట్ టెస్ట్ ల యొక్క ఫలితాలను కళాశాలలో నిర్వహిస్తున్నటువంటి అన్ని రకాల రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు . విద్యార్థులకు మరియు అధ్యాపకులకు కార్యాలయ సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు .ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ సింగం శ్రీనివాస్, రామారెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.

## దుద్దెనపల్లిలో కార్డెన్ సర్చ్



సైదాపూర్ సెప్టెంబర్ 22 (జనం సాక్షి) మండలంలోని దుద్దనపల్లి గ్రామంలో హుజురాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఉదయం నుంచి గ్రామస్తులను బయటకు వెళ్ళనివ్వ కుండా పోలీసులు నిగా పెట్టారు. ఈ తనిఖీలలో సరైన ధృవపత్రాలు లేని 71 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. 30900రూా. చాలాన్లను కట్టించారు. ఈ సం దర్భంగా ఏసీబీ మాధవి మాట్లాడుతూ గ్రామంలోకి గుర్తు తెలియని వ్యక్తులు సంచరించిన మత్తు పదార్థాలు విక్రయించిన పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు సాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దొంగత నాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. విలువైన బం గారు ఆభరణాలను బ్యాంక్ లాకరులు భద్రపరుచుకోవాలని సూచనలు ఇచ్చారు. ఈ తనిఖీలలో హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్,సైదాపూర్ ఎస్సై చదువాల తిరుప తి,కేశపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి,జమ్మికుంట టౌన్ ఎస్ఐ నాగరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దసరా పండుగకి ఊరికెళ్తున్నారా తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి



ముస్తాబాద్ సెప్టెంబర్ 22 (జనం సాక్షి): దసరా పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు,బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల, కాలనీ, అపార్టుమెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,తగిన ముం దస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎస్సై గణేష్ తెలిపారు.దసరా పండుగ సందర్భంగా చోరీల నియంత్రణకు గ్రామాల్లో ,పట్టణాల్లో ముమ్మర పెట్రోలింగ్ చేయడం జరుగుతుం దని,దీనికి అనుగుణంగా మండల ప్రజలు పోలీస్ వారి సలహాలు, సూచనలు పాటిస్తూ సహకరించాలని కోరారు. సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్లు ఏర్పాటు చేసుకోండం మంచి ది. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్‌స్టేషన్ లో లేదా మీగ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వండి.వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం. ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చు కోవాలే తప్ప,పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దు. మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసు కోండి. ద్విచక్ర వాహనాలకు తప్పని సరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాట్ స మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి.మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి.ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్. ప్రత్యేక్షంగా చూసుకో వచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమె రాలు ఎంతో ఉపయోగపడతాయి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి.ఇంట్లో లేనప్పుడు నేరస్తులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది. అనుమానాస్పద వ్యక్తులు కనిప ిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయ ల్ 100కు కాల్ చేయండి. ప్రజలు పోలీస్ శాఖ వారి సూచ నలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుందని ఎస్సై గణేష్ తెలిపారు..

# రాజన్న సేవలో ప్రభుత్వ విప్



వేములవాడ (జనంసాక్షి):దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేము లవాడలోని రాజన్నను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోమవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు.ఆలయానికి రాగానే అర్చకులు, వేద పండితులు స్వస్తి తో స్వాగతం పలికారు. అనంతరం కళ్యాణ మండపం లో వేద పండితులు, ఆలయ అర్చకులు ఆశీర్వచనం అంద జేశారు. ఈ సందర్భంగా ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మలు ప్రభుత్వ విప్ కు శేష వస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదం అందజే శారు. నవరాత్రి సందర్భంగా మొదటి రోజు శ్రీ శైలపుత్రి అవతార లో ఉన్న అమ్మవారి ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. వేములవాడ రాజన్న సన్నిధిలో దేవి నవరాత్రి ఉత్స వాలు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. మొదటి రోజు అమ్మవారు శ్రీ శైలపుత్రి అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తు న్నారు. భక్తులు నియోజకవర్గ వ్యాప్తంగా అమ్మవారి ప్రతిమలు నెలకొల్పి ఘనంగా పూజలు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పూలనే పూజించే బతుకమ్మ పండుగ ఘనంగా ప్రారంభమ య్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేములవాడ రాజన్న ఆల యాన్ని అభివృద్ధి చేస్తున్నాం. రేవంత్ రెడ్డి, మంత్రుల సమక్షంలో రాజన్న ఆలయ అభివృద్ధికి పునాది రాయి వేసుకొని నేడు పనులు చేసుకుంటున్నాం అన్నారు. 47 కోట్లతో రోడ్డు వెడల్పు,76 కోట్లతో ఆలయ అభివృద్ధి చేస్తున్నాం. శృంగేరి జగద్గురు శ్రీశ్రీశ్రీ భారతి తీర్థ మహాస్వామి , శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి వారులను కలసి రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పై వారి సలహాలు సూచనలు తీసుకున్నాం.త్వరలో తెలంగాణ రాష్ట్రంలో స్వామివారి విజయ యాత్ర ఉన్నందున వేములవాడ రాజన్న సన్నిధికి రావాల్సి ందిగా ఆహ్వాన పత్రిక అందజేశాం అన్నారు.స్వామివారిని దర్శించి వారి ప్రవచనాలను మన ప్రాంత ప్రజలకు అందజేయాలని కోరారు. బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఈవీఎం గోడౌన్ పరిశీలన

నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 22 (జనం సాక్షి) :జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను సోమవారం కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర ఎన్నికల సంఘం డిప్యూటీ సీఈఓ హరిసింగ్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఈవీఎం నోడల్ అధికారి ప్రసాద్ తదితరులు పరిశీలించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఈ పరిశీలన జరిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించిన కలెక్టర్, అవి నిరంతరం పనిచేసేలా చూడాలన్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, ఇతర సామాగ్రికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్, జితేందర్ తదితరులు ఉన్నారు.



## బాల త్రిపుర సుందరి రూపంలో అమ్మవారు



రాయికల్ సెప్టెంబర్22 (జనం సాక్షి) :మండల ంలోని మహితాపూర్ శ్రీగిరి పర్వతంపై కొలువు దీరిన శ్రీ కనక దుర్గాదేవి ఆలయంలో అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ అర్చకులు క్యాసునూరి మఠం జగదీశ్వర్ ఆధ్వర్యంలో మొదటి రోజు ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలోని పురవీధు ల్లో భక్తుల దర్శనార్థం ఊరేగించారు.అనంతరం అమ్మవా రికి పంచామృతాలతో అభిషేకం, నిత్యకుం కుమార్చన, సప్త మాతృకలు ,అంకురార్పణ,షోడ శోపచార పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం బేతి సత్యనారా యణ ఆధ్వర్యంలో అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాజనాల మ ధుకర్, ఉపాధ్యక్షులు వంగమల్లయ్య, కోశాధికారి నాగి రెడ్డిరఘుపతి,మాలధారణస్వాములు,భక్తులు పాల్గొన్నారు.

# డీపీవో కార్యాలయాన్ని ముట్టడించిన జీపీ కార్మికులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (జనం సాక్షి)**సిఐటియు ఆధ్వర్యంలో డిపిఓ కార్యాలయంలో ఆందోళన చేసిన జీపీ కార్మికులు చంద్రశేఖర్ మద్దతు ఇబ్బందులకు గురి అవుతున్న గ్రామపంచాయతీ కార్మికులు పెద్దల పండుగ చేయాలంటే ఇబ్బందులు పడ్డాం ముందు బతుకమ్మ,, దసరా పండుగలు ఎలా చేసుకోవాలిఆవేదన వ్యక్తం చేసిన గ్రామపంచాయతీ కార్మికులు చాలీచాలని వేతనాలతో ఎవరు చేయని, చేయలేని పనులైన మల, మూత్ర విసర్జనాలు చేసే మోరీలను డ్రైనేజీలను శుభ్రం చేస్తున్న గ్రామపంచాయతీల బాధలు వర్ణనాతీతం. మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో గ్రామపంచాయతీ కార్మికులు సోమవారం సిఐటియు జిల్లా అధ్యక్షులు కందూరు చంద్రశేఖర్ తో కలిసి జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. ఏసీలలో కూర్చొని విధులు నిర్వహించే అధికారులకు గత ప్రభుత్వంలో 15, 20 రోజులు ఆలస్యంగా వేతనాలు వేస్తేనే వారు గగ్గోలు పెట్టారు. అలాంటిది చాలే చాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలలకు ఒకసారి వేతనాలు ఇస్తే వారు ఎలా కుటుంబాలను పోషించుకుంటారని సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ అన్నారు. జిల్లా పంచాయతీ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేస్తుండగా కామారెడ్డి డి ఎల్ పి ఓ శ్రీనివాస్ అక్కడికి వచ్చి ప్రభుత్వం నుండి డబ్బులు వచ్చిన తర్వాతనే ఇస్తాం మీరు ఏం చేసినా లాభం లేదు మీరేం చేసుకుంటారో చేసుకోండి అని కార్మికులను దురుసుగా మాట్లాడారు. ఎంపీ వలన పిలిపిస్తాం మాట్లాడతాం, పై అధికారులకు సమాచారాన్ని అందిస్తామని చెప్పడంతో కార్మికులు ఆగ్రహానికి గురయ్యారు. పోలీసులు వచ్చి ఇక్కడ ఆందోళన చేయవద్దని కార్యాలయం బయటనే ఆందోళన చేయాలని ఐదుగురు వచ్చి మాత్రమే అధికారులకు వినతిపత్రం ఇవ్వాలని అనడంతో సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ రాజకీయ నాయకులు మాత్రం ఎక్కడికైనా వచ్చే ఏమైనా మాట్లాడొచ్చా అని, ఎవరు చేయలేని విధులను ఈ గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్నారని, అలాంటి కార్మికుల పట్ల అధికారులు దొరుకుగా ప్రవర్తించడం దురుసుగా సమాధానం చెప్పటం ఏమిటన్నారు. దీంతో పోలీసులకు కార్మికుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. గ్రామపంచాయతీ కార్మికులుగా పనిచేస్తున్న వారు ఎస్సీ ఎస్టీ బీసీలు కావడంతోనే వారి పట్ల అధికారుల చిన్న చూపు చూస్తున్నారన్నారు. ముందు బతుకమ్మ పండుగ దసరా పండుగ ఉందని వాటికి మేము ఎలా ఖర్చులు చేసుకోవాలి డబ్బులు ఎక్కడినుండి తెచ్చుకోవాలి అని కార్మికులు పేర్కొంటున్నారు ఒక నెల వేతనమైన ఈ నెల ఇవ్వాలన్నారు. ఈనెల 28 వరకు వేతనాలు ఇచ్చేలా చూస్తాం. జిల్లా పంచాయతీ అధికారి మురళి జిల్లా పంచాయతీ అధికారి వచ్చే వరకు ఇక్కడ నుంచి మేము లేచేది లేదని కార్మికులు బిస్మించుకొని కూర్చోవడంతో అక్కడికి వచ్చిన జిల్లా అధికారి మురళి మాట్లాడుతూ  టాక్సులు వసూలు చేసుకుని వేతనాలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 32 జిల్లాలలో పరిస్థితి ఇలాగే ఉందని రాష్ట్రమంతటా వచ్చిన సమయంలోనే కామారెడ్డి జిల్లాకు వస్తాయని, అంతవరకు ఓపిక పట్టాలన్నారు. గ్రామాలలో టాక్సీల కోసం వెళ్తే ప్రజలు తిరగబడుతున్నారని కార్మికుల పేర్కొనడంతో ఒక నెల వేతనం ఈ నెల 28 వరకు ఇప్పిస్తానని కార్మికులకు మాట ఇచ్చారు. దీంతో కార్మికులు జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రం ఇచ్చే వెనుతిరిగారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బాల్ నర్సు కార్యదర్శి శ్యామ్ ఉపాధ్యక్షులు అంజవ్వ బాల్నర్సు దత్తురామ్ స్వామి రవి రాజయ్య నగర్ రామారెడ్డి మాచారెడ్డి పాల్వంచ బిక్నూర్ బీబీపేట్ దోమకొండ లింగంపేట్ తాడ్వాయి గాంధారి మండలాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపేటలో ఆరోగ్య వైద్య శిబిరం



**నాగిరెడ్డిపేట,సెప్టెంబర్ 22 జనం సాక్షి**...మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో సోమవారం స్వస్థ నారీ సాక్షాత్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్ కుమార్ జనరల్ సర్జన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్థోపెడిక్ వైద్యులు 114 మంది రోగులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి సృజన్ కుమార్ మాట్లాడుతూ మహిళలు రోగ నిరోధక శక్తి పెరిగేందుకు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఏవేని చిన్న సమస్యలున్న వైద్యులను సంప్రదించి బీపీ షుగర్ పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సునంద మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద్ రావు,ప్రశాత్ రావులకు మాతృ వియోగం



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 22(జనం సాక్షి):** సోమవారం ,హైదరాబాద్ లో తమ స్వగృహంలో రెండు రోజుల క్రితం మరణించిన మాతృ మూర్తి తానిపర్తి ప్రేమలత చిత్ర పటానికి ఎమ్మెల్సీ  సోదరుడు ప్రశాంత్ రావు, ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు పేర్నేని నానిలతో  కలిసి నివాళులు అర్పించి  ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో  సుల్తానాబాద్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మాజీ  సర్పంచ్ లు కోడం అజయ్, కోదాటి  మాజీ ఎంపీటీసీలు మీస సత్యనారాయణ, పల్లా సురేష్ ,పలువురు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం హక్కుల సాధన లక్ష్యంగా పోరాడుతాం



**ఉమ్మడిమేడిపల్లి,సెప్టెంబర్22(జనంసాక్షి):** భీమారం మండలంలోని మోత్కూరావు పేట,ఈదుల లింగంపేట,రత్నాల పల్లె గ్రామాలలో సంఘ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ న్యాయపరంగా  యాదవులకు దక్కాల్సిన  హక్కుల సాధన గురించి, పలు సమస్యల పరిష్కారానికి, వెనుకబాటుతనానికి, మండలంలో జిల్లాలో సంఘ భవనాలు నిర్మాణానికి ఎలా సమయత్వం కావాలి అని యాదవ సంఘ సభ్యుల సమావేశంలో వివరించారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు,శంకర్ యాదవ్, సాగర్ యాదవ్, మధు యాదవ్, రంజిత్ యాదవ్ మండల నాయకులు, మహేందర్, మహేష్, నవీన్, లతో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతనికి పిలుపునిచ్చారు. అనంతరం గ్రామాల యాదవ సంఘ సభ్యులు మొత్తం 49 మంది సభ్యత్వం తీసుకోగ వారికి జిల్లా ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించిన జిల్లా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్. ఈ కార్యక్రమంలో పలుగ్రామాల యాదవ సంఘ పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఐపిఎస్ విద్యార్థులు




**సుల్తానాబాద్,సెప్టెంబర్ 22(జనంసాక్షి)** : రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారని  ప్రిన్సిపల్ కృష్ణప్రియ తెలిపారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కరీంనగర్లో జరిగిన షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో తమ విద్యార్థులు  పాల్గొన్నారని, వీరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎస్ నిఖిల్, ఏ అద్వైత్, ఎం అక్షిత్, సాయి చరణ్, డి ప్రియదర్శిని, పి లికిత, జి గాయత్రి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ పోటీలు ఈనెల 22,23,24 తేదీలలో మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో రాష్ట్రస్థాయి పోటీలు జరగనున్నాయి. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని,క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ, సతీష్,మమత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి)** : తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాస నసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎం ఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని మంథని పట ్టణానికి చెందిన ఆచి బుచ్చమ్మ చెందిన మహమ్మద్ జాహిద్ కి 2.50 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. బుచ్చమ్మ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స  పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి  2.50 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకుడు వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో  అందజే శారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు  ధన్యవాదాలు తెలియజేశారు.

# హెల్పింగ్ హాండ్స్ సేవలకు గుర్తింపు



**మంథని, (జనంసాక్షి)** : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో, వసుంధర విజ్ఞాన వికాస మండలి వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్ఫూర్తి పురస్కారాల్లో భాగంగా  ఆదివారం రవీంద్ర భారతీ లో జరిగిన కార్యక్రమంలో... కమాన్ పూర్ కు చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ గౌడ్ కి సామాజిక రంగం లో తాను చేస్తున్న సేవకిగాను మదర్ థెరిస్సా జాతీయ సేవ అవార్డుని ,తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖా సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి, నామోజు బాలచారీ సాహిత్య అకాడమీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, అధ్యక్షులు మధుకర్ వైద్యుల  చేతుల మీదుగా అందుకు న్నారు. మదర్ తెరిసా అవార్డు అందుకున్న సతీష్ గౌడ్ ను అదే వేదికపై మిత్రుడు మాటేటి ఉదయ్ కుమార్ శాలువాతో ఘనంగా సన్మానించారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ



**కోరుట్ల సెప్టెంబర్22 (జనం సాక్షి ):**కథలాపూర్ మండలం భూషణ్ రావుపేట గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు బెజ్జంకి కరుణాకర్ గారి తల్లి భాగ్యమ్మ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు  పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియ జేశారు. వారి వెంట సీనియర్ నాయకులు మామిడిపల్లి రవి, కిరణ్ రావు, భూమారెడ్డి, బాలు, జలంధర్, రమేష్ గౌడ్, సంతోష్ రెడ్డి,మహేందర్ రెడ్డి, సాగర్ రావు, మహేందర్, నర్సయ్య, గంగాధర్, రామాంజనేయులు, ముజీబ్, ప్రశాంత్, రాజేష్, సత్తార్  తదితరులు ఉన్నారు.

## మన బతుకమ్మకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 22(జనంసాక్షి) :** సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక గా నిలిచే తెలంగాణ బతుకమ్మకు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించిందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు దసరా బతుకమ్మ వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించారు .ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మహిళలకు ప్రత్యేకమైనదని ఇరుగుపొరుగు వారితో కలిసి నూతన వస్త్రాలు ధరించి తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ ఎంతో ఆనందంగా గడుపుతారని అన్నారు.దీంతో వారి మధ్య స్నేహ సంబంధాలు బలపడతాయన్నారు. అంతేకాకుండా, ముందస్తు దర్శనం వేడుకలను జమ్మి పూజతో పాటు రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు.పండుగ ఏదైనా పండుగ యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలిపేందుకు ఆల్ఫోర్స్ లో ఘనంగా నిర్వహిస్తామన్నారు. అనంతరం పేర్చిన బతుకమ్మలను మధ్యలో పెట్టి బతుకమ్మ ఆటను మహిళలు, పిల్లలు పాల్గొని సంతోషంగా గడిపారు. వారితోపాటు అధినేత నరేందర్ రెడ్డి బతుకమ్మ వేడుకలో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు . తీరొక్క చీరలతో తయారు చేసిన బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణములో దేవీ శరన్నవరాత్రులు ప్రారంభం

### సింగరేణి గనులు, ఓసీపీల్లో దేవీ శరన్నవరాత్రులు



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 22 (జనంసాక్షి) :** పట్టణములో పలు ప్రధాన కూడళ్ళలో ఓసీపీ-1రోడ్, అల్లూరు, రాణీరుద్రమదేవీ సర్కిల్, న్యూమారేడుపాకలోని శ్రీలక్ష్మీనరసింహ ఆలయంలో, సింగరేణి సంస్థ ఆర్జీ- 2 ఏరియా, ఆర్జీ-3 ఏరియాలో వివిధ విభాగాల్లో సోమవారం దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఓసీపీ-1 మైసమ్మ దేవాలయంలో శరన్నవరాత్రులు ఉదయం మొదటి రోజు బాలా త్రిపుర సుందరి అలంకారంలో అమ్మవారు దర్శనం ఇచ్చింది. ఉదయం పూజపై గడ్డం తిరుపతి దంపతులు కూర్చుని భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి కాండూరి శ్రీనివాసచార్యులు ఎంతో భక్తి శ్రద్ధలతో గణపతి, నవగ్రహపూజ చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. వేరు వేరుగా జరిగిన కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి రాజశేఖర్, మేనేజర్, న్యూమారేడుపాక ఆలయ అర్చకులు బందుగుల అరవింద్ స్వామి, ఆలయ వ్యవస్థాపకఅధ్యక్షుడు కొండిల్ల రాంచందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గొర్రెల కాపరి మృతి



బోయిన్ పల్లి సెప్టెంబర్ 22(జనం సాక్షి)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలం వరదవెల్లి గ్రామానికి చెందిన మొగిలి మల్లయ్య అనే గొర్రెల కాపరి రగుడు గ్రామంలో గొర్లను మేపుతుండగా వర్షానికి పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## కుమ్మరి కుంటకు బుంగ.. వృధాగా పోతున్న నీరు



**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** చెరువులు, కుంటలలో నీళ్లు నిండుగా ఉంటేనే కట్ట క్రింది వ్యవసాయ బోరులు పంటలకు సమృద్ధిగా నీరు అందిస్తాయి. లేకుంటే వ్యవసాయ బోరుల నుంచి నీళు ్ళ రాక పంటలు ఎండిపోయే అవకాశం ఉంది. అటువంటిది పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామ కుమ్మరి కుంట తూము వద్ద నుంచి గత కొన్ని రోజులుగా నీరు వృధాగా పోతున్నాయి. తూము పక్క నుంచి కట్టకు బుంగపడి నీరు వృధాగా పోతున్నాయని రైతులు తెలిపారు. ప్రతి సంవత్సరం కుంట నిండుకోవడంతో వానకాలం, యాసంగి రెండు పంటలు పండుతాయని, నీటి వృధా వల్ల యాసంగి పంటకు నీరు సరిపోవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కుంట నుంచి నీటి వృధాను అరికట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## జమ్మికుంటలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

### బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు



**జమ్మికుంట, సెప్టెంబర్ 22 (జనం సాక్షి):** జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు కోలకాని రాజు ఆధ్వర్యంలో సోమవారం బీజేపీ పార్టీ శ్రేణులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలందరికి దసరా పండుగ కానుకగా జీఎస్టీ తగ్గింపుచేసినందుకు గాను కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీఎస్టీ స్లాబ్ 28% నుంచి 18% తగ్గింపు నిర్ణయం వల్ల మధ్యతరగతి ప్రజలందరికీ మేలు జరుగుతుందని అన్నారు.టూ వీలర్ పై గరిష్టంగా 15000 రూపాయల వరకు,అలాగే కార్ల పై లక్షా నుండి నాలుగు లక్షల వరకు తగ్గింపు జరుగుతుందని, ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు తగ్గుతాయని దీనివల్ల మధ్య తరగతి ప్రజలకు లాభం చేకూరుతుందని,స్లాబ్ 12% నుండి 5% తగ్గింపు వల్ల ఇంట్లోకి వాడే నిత్యావసర వస్తువుల ధరలు కూడా తగ్గనున్నాయని,5% ఉన్న స్లాబ్ మొత్తం మినహాయింపు ఇవ్వడం వల్ల అత్యవసర మందుల ధరలు, రోజు వాడే బిపి, షుగర్ మందుల ధరలు తగ్గనున్నాయిని తెలిపారు.మోడీ దేశంలోని ప్రజలకు మేలు చేస్తుంటే ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ,మల్లికార్జున ఖర్గేలు జీఎస్టీ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వారిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా ఉంది ప్రజలకు మేలు జరిగే సూచనలు చేయాలి కానీ కీడు చేసే విధంగా ఉండకూడదని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు అప్పం మధు యాదవ్, మోతె స్వామి, ఇటిక్యాల స్వరూప, నిరుపరాణి, బల్సుకూరి రాజేష్, ఉడుగుల మహేందర్, బొజ్జ శరత్, మురికి మహేష్, సిరియాల విజయ్,ఎమనగండ్ల రామస్వామి,గట్టు రాకేష్,ఆకుల పోచయ్య, ఆకుల తిరుపతి, మ్యాదరి శంకర్, తదితరులు పాల్గొన్నారు

## ఆసుపత్రులన్నీ బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ ధ్రువ పత్రం తీసుకోవాలి




**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 22 (జనం సాక్షి) :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ జిల్లా సమన్వయ కమిటీ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఐడిఓసిలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అన్ని రకాల ప్రభుత్వ మరియు ప్రైవేటు ఫెసిలిటీస్, ల్యాబ్లు, స్కానింగ్ సెంటర్లు, బ్లడ్ బ్యాంకులు, ఎక్స్రే క్లినిక్ లు మరియు ఆసుపత్రులు సుమారు వేయి వరకు రిజిస్టర్ అయి ఉన్నందున వాటన్ని%శీ%టి వద్ద నుండి తయారయ్యే బయో మెడికల్ వ్యర్థాలను నిర్వహించడానికి జిల్లా అథారిటీ డిఎంహెచ్ఓ వద్ద మరియు మెడికేర్ నిర్వహణ సంస్థ వద్ద నుండి సర్టిఫికెట్ ను విధిగా పొందాలని సూచించారు. అట్లా పొందకుండా ఎవరైనా ఇంకా బయో మెడికల్ వ్యర్థాలను నిర్లక్ష్యంతో మున్సిపల్ వ్యర్థాల్లో కలిపేస్తే ప్రజారోగ్యానికి భంగం కలుగుతుందని అనేక వ్యాధులు ప్రబలడానికి అవకాశం ఉందని అట్టివారిపై శాఖా పరమైన తగు చర్యలు తీసుకొవడం జరుగుతుందన్నారు. ప్రతి ఆసుపత్రి నుండి ప్రతిరోజు బయో మెడికల్ వ్యర్థాలను మెడికేర్ వాహనాల్లో 24 గంటల్లో తరలించాలని ఒకవేళ దూరాన ఉన్నటువంటి ఫెసిలిటీస్ నుండి 48 గంటల్లో వెహికల్స్ ద్వారా జక్రాన్ పల్లి మండలం పడకల్ లో ఉన్నటువంటి బయో మెడికల్ వేస్టేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ కి తరలించాలని సూచించారు. బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ అనేది నిరంతర ప్రక్రియ దీనిని గాడిలో పెట్టడానికే ఈ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని ఒకవేళ ఆసుపత్రులు మూసివేసినట ్లయితే జిల్లా వైద్యాధికారికి సమాచారం అందించాలని ఇప్పటివరకు 130 ఆసుపత్రులు మూసివేసినట్లు సమాచారం ఉందన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) అంకిత్ మాట్లాడుతూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మరియు మెడికేర్ నిర్వాహకులు ఐఎంఏ మరియు తానా ప్రతినిధులతో తరచుగా మాట్లాడుతూ ఇంకా ఎవరైనా బయో మెడికల్ వేస్ట్ నిర్వహణ ధ్రువపత్రం పొందని వారు ఉంటే వెంటనే నమోదు చేసుకునేలా మీ మీ సంఘాల్లో చర్చించాలన్నారు. అదేవిధంగా జిల్లా వైద్యాధికారి వద్ద నమోదై ఉన్న అన్ని రకాల ఫెసిలిటీసు స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్లు,బ్లడ్ బ్యాంకులు, ఆసుపత్రులు, బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ ద్రోవపత్రాన్ని పొందాలని తెలియజేశారు. కేవలం ఇప్పటివరకు 269 ఫెసిలిటీస్ మాత్రమే బయో మెడికల్ ధ్రువపత్రాన్ని పొందారని మిగతా వారందరూ వెంటనే తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కరోలినా చింతియాన్ మావి, సబ్ కలెక్టర్లు బోధన్ వికాస్ మహతో, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి రాజశ్రీ, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, జిజిహెచ్ సూపరిండెంట్ శ్రీనివాసరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్ ప్రసాద్ , మెడికేర్ బయో మెడికల్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓలు డాక్టర్ రమేష్, డాక్టర్ అంజన, డాక్టర్ సమత, ఐఎంఏ అధ్యక్షులు అజ శ్రీనివాస్ మరియు తానా సెక్రెటరీ, పిఓ సుప్రియ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గంభీరావుపేట మండల వ్యాప్తంగాఘనంగా దుర్గామాత ప్రతిష్టలు



**గంభీరావుపేట సెప్టెంబర్ 22 (జనం సాక్షి ):**మండలంలోని దుర్గాదేవి శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా సోమవారం రాత్రి ప్రారంభమయ్యాయి. గంభీరావుపేట మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో దుర్గామాత ప్రతిష్ట కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు డప్పు చప్పుళ్ల డీజే సౌండ్ మధ్య,మహిళల దుర్గా మాతకు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం సుందరంగా అలంకరించిన మండపంపై దుర్గామాత ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా అర్చకులు మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటి రోజు అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో దుర్గ మాత ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ కుటుంబానికి అండగా నిలిచిన హరీష్‌రెడ్డి



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం కార్పోరేషన్ 43వ డివిజన్ ఫైవ్ ఇంక్లయిన్‌లో నివాసముంటున్న ఆటో డ్రైవర్ చిగురు మధు అనునిత్యం కుటుంబ పోషణకు పాటుపడి తీవ్ర అనారోగ్యంతో పక్షవాతం బారినపడ్డాడు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ ఇంటికే పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్‌రెడ్డి సోమవారం మధు ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పరామర్శించారు. మధు ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా కుటుంబ పోషణ, వైద్య ఖర్చుల నిమిత్తం వ్యాల్ల హరీష్‌రెడ్డి ఫౌండేషన్ తరపున 10వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లు, కార్మికులకు అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తానన్నారు .కేటీఆర్ బర్త్‌డే సందర్భంగా 'గిఫ్ట్‌ఏస్మైల్'లో భాగంగా రామగుండం నియోజకవర్గంలోని నిరుపేద అనారోగ్యం తదితర కారణాలతో మృతి చెందిన 20మంది ఆటో డ్రైవర్ కుటుంబాలకు పదివేల రూపాయల చొప్పున అందజేశామని గుర్తుచేశారు. ఆటో డ్రైవర్లు, పేద కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన అందుబాటులో ఉంటానని, అండగా నిలుస్తానని వ్యాల్ల హరీష్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొంటుందని, ఇలాంటి పేదవారు అనారోగ్యానికి గురైతే ఆదుకోవాలనే సోయిలేదని పేర్కొన్నారు. ఇక్కడ అంతా ప్రజాస్వామ్యాన్ని ఖూనిచేసి దోపిడి, కూల్చివేతల రాజ్యమేలుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు చెంపపెట్టుపెడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎండి జాహిద్‌పాష, మీర్ ఫయాజ్ అలీ వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సిగిరి రాము, నడిపెల్లి సాయి, సార్ల ఉదయ్, వంశీ కృష్ణ, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసీ కార్యాలయంలో జీఎస్‌టీ సంబురాలు



**గోదావరిఖని, జనంసాక్షి :**జీవిత బీమా పాలసీలపై కేంద్ర ప్రభుత్వం విధించిన 18శాతం జీఎస్టీని తొలగించిన సందర్భంగా కార్యాలయ ఆవరణలో సోమవారం భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమైక్య-1964 ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సంబురాలు నిర్వహించారు. అనంతరం ప్రధాన కార్యదర్శి కటకం సతీష్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా ఏజెంట్లు కార్యాలయం ముందు..ఢిల్లీలో చేసిన శాంతియుత ధర్నా కార్యక్రమం ద్వారానే కేంద్ర ప్రభుత్వం వస్తు సేవా పన్నులను (జిఎస్టిని) తొలగించడం జరిగిందన్నారు. జీఎస్టీని తొలగించటానికి సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ, ఆఫీస్ సిబ్బందికి వికాసాధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యనిర్వహణాధికారి గోపతి మల్లేష్, ఆర్థిక కార్యదర్శి అంబాల బాబు, డివిజన్ నాయకులు జెవి రమణారావు, చింతల శ్రీనివాస్, బూర్ల దామోదర్, గుడి కందుల రవి, భాస్కర్ల కుమారస్వామి, డి.నరసింగం, వి.తిరుపతిరెడ్డి, టిఆర్ రఘు, వి.బుచ్చిరాజు, ఆకుల సంజీవ్, ఆఫీస్ సిబ్బంది కడిపాక శ్రీనివాస్,బత్తుల మహేష్, వికాసాధికారులు పబ్బతి రవీందర్‌రెడ్డి, ఎల్.రమణారెడ్డి, పి.శ్రీనివాస్ సాంబయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఖని'లో సేవా పక్వాడ్ అభియాన్



**గోదావరిఖని, జనంసాక్షి :**భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర శాఖ సూచన మేరకు సేవా పక్వాడ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం రామగుండం కార్పొరేషన్ పరిధిలో సేవా అభియాన్ అసెంబ్లీ కన్వీనర్ కొండపర్తి సంజీవ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి గోదావరిఖని ప్రధాన చౌరస్తా వరకు నమో మారథాన్ యువభారత్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్, సేవా అభియాన్ అసెంబ్లీ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో విద్యార్థి..యువత సేవాభావం వైపు అడుగులు వేయాలని, తద్వారా డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించే దిశగా విద్యార్థి..యువత స్ఫూర్తిగా నిలవాలని పిలుపునిచ్చారు. బిజెపి రామగుండం కార్పొరేషన్ పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండెబోయిన భూమయ్య, ఉరుగొండ అపర్ణ, అయిత పవన్, దళిత మోర్చా నాయకులు మచ్చ విశ్వాస్, తడబోయిన నరసయ్య, చెన్నూరి రమేష్, అందే రాజ్‌కుమార్, మెరుగు శ్రీనివాస్, బుంగ మహేష్, శివరామకృష్ణ, ఈర్ల శంకర్, కొత్త వడ్ల ఆకాష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకుంటుంది



## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 22, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన తాళ్ళపల్లి నర్సయ్య అనే రైతు అకాల మరణం చెందగా అతని భార్య విజయలక్ష్మి బ్యాంకు ఖాతాలోకి సోమవారం 5 లక్షల రూపాయాలు జమచేయడం జరిగిందని, రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య అన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పంటకు గిట్టుబాటు ధర, సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. గతంలో మాదిరిగా కాకుండా రైతు మృతిచెందితే అతని వారసుల బ్యాంకు అకౌంట్లోకి డబ్బులు వేయడం జరుగుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని రైతు భీమాకు ప్రభుత్వం డబ్బులు కట్టలేదని అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ప్రభుత్వం నేరుగా వారి బ్యాంకు అకౌంట్లోకి డబ్బులను జమచేయడం జరుగుతుందన్నారు. రైతు భీమాను నర్సయ్య కుటుంబానికి ఇప్పించడంలో సహకరించిన సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ బ్యాంకులో డబ్బులు జమ చేసినట్లుగా వారి ఖాతా పుస్తకాన్ని పరిశీలించి అప్పగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి జాఫర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సాహెబ్, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, నాయకులు గంట బుచ్చగౌడ్, వెంకటేష్, మూర్తి, కల్లూరి బాపురెడ్డి, చెన్ని బాబు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న

## మహిళలకు సహాయ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 22, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలకు గురైన కళావతిని సహాయ ఫౌండేషన్ సభ్యులు అశ్విని ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా సోమవారం పరామర్శించి 10 వేల ఆర్థిక సహాయం అందించారు. సహాయ ఫౌండేషన్ సభ్యులతో కలిసి చదువుకున్న బాలరాజు తల్లి కళావతి ద్విచక్రవాహనంతో రోడ్డు ప్రమాదానికి గురైంది. తీవ్రగాయాలకు గురైన కళావతి మండల కేంద్రంలోని అశ్విని ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. నిరుపేద కుటుంబానికి చెందిన తమతో కలిసి చదువుకున్న బాలరాజు ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో స్పందించిన సహాయ ఫౌండేషన్ సభ్యులు ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించి ఆర్థిక సహాయం చేసి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ ఫౌండేషన్ అధ్యక్షులు లద్దునూరి వెంకటరమణ, వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ షాదుల్, ఉపాధ్యక్షుడు దుబ్బాక సతీష్, కోలరామిండ్లబాబు, రవి, జెరిపోతుల శ్రీనివాస్, గన్న రాజులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరసన తహశీల్దార్‌కు వినతి




**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 22, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలం పాత బస్టాండ్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు సోమవారం మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలపై ర్యాలీ నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత సంవత్సర కాలం నుండి కోడిగుడ్ల బిల్లులు రాక నిత్యవసర సరుకుల ధరలను పెంచి కార్మికులపై మోయలేని భారాన్ని ప్రభుత్వాలు మోపినాయన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ మాట్లాడుతూ గత 24 సంవత్సరాల నుండి మధ్యాహ్న భోజన కార్మికులను శ్రమ దోపిడికి గురిచేస్తూ, అప్పుల పాలు చేస్తూ, నెల నెలకు బిల్లులు, నెల నెలకు జీతాలు రాకపోవడంతో అప్పులు చేసి కుటుంబాలను పోషించుకోవడం జరుగుతుందన్నారు. తక్కువ జీతంతో కుటుంబాలను ఎలా పోషించుకోవాలో మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రధానమంత్రి సమాధానం చెప్పాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిడ్ డే మీల్స్‌ను ప్రైవేటు పరం చేస్తామని ఆలోచనను వెంటనే విరమించుకోవాలని, నెల నెల డబ్బులు చెల్లించాలని, ఎన్నికల మేనిఫెస్టోలో పదివేల రూపాయాల జీతాన్ని ఇస్తానని చెప్పినటువంటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే అమలు చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ డిమాండ్‌లను తీర్చని లేని పక్షంలో అక్టోబర్ 20 తేది నుండి సమ్మెకు వెళ్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిస్తున్నారు. ఒక పక్క సుప్రీంకోర్టు చెప్పిన ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనాలు చట్టాన్ని అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నామని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు మహేశ్వరి, నర్సవ్వ, జ్యోతి, కీర్తన, భాగ్యవ్వ, లక్ష్మి, పోషవ్వ, రాజవ్వ, సత్తవ్వ, రాజమణి, సుశీల, చంద్రకళ, బాలమణి, నర్సవ్వలు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 89 ఫిర్యాదులు

## నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 22 (జనంసాక్షి) :**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 89 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తో పాటు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీడీ రాజేందర్, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి ఏరియా ఆసుపత్రిపై సమీక్ష..



**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి ఆర్జీ-1 పరిధిలోని ఏరియా హాస్పిటల్ వసతులు..ఉద్యోగులకు అందుతున్న వైద్య సేవల గురించి సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు.ఈ సమీక్షలో చీఫ్ మెడికల్ అధికారి (కొత్తగూడెం) డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్,ఆర్జీ-1 ఏరియా జీఎం డి.లలిత్‌కుమార్ సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఏరియా హాస్పిటల్‌లో క్యాథ్ ల్యాబ్ ఏర్పాటుకు సంబందించి పనులు, ఏరియా హాస్పిటల్‌లో డాక్టర్ల కొరత, హాస్పిటల్‌లో స్టాఫ్ పరిస్థితి, హాస్పిటల్ కు సంబంధించి ఇతర సమస్యల గురించి చర్చించారు.ఏరియా హాస్పిటల్‌లో మాడ్యులర్ కిచన్ ఏర్పాటు,పేషెంట్‌లకు అందిస్తున్న డైట్‌ప్లాన్‌ను మేరుగుపరచటానికి చేపట్టవలసిన చర్యలు, హాస్పిటల్ కు సంబంధించి తదితర విషయాల గురించి చర్చించారు.ఈ సందర్భంగా జీఎం కార్యాలయంకు విచ్చేసిన చీఫ్ మెడికల్ అధికారిని ఆర్జీ-1 ఏరియా జీఎం, ఇతర అధికారులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధికారులు పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి, డిజీఎం (సివిల్) వరప్రసాద్, ఇతర అధికారులు వీరారెడ్డి, జి.ఎల్. రాజు, మోహన్‌రావు, బ్రహ్మాజీ, సాంబశివ రావు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతులు తలుచుకుంటే మంచి మంచి ప్రభుత్వాలు కూలిపోతాయి..

## మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 22 జనంసాక్షి**
కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండల ప్రాంతాము వివిధ గ్రామాలకు చెందిన రైతులు సోమవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. భారీ వర్షాలకు పోటెత్తిన వరదలతో వందల ఎకరాల్లో పంటలు గుంపు గుర్రై ఆర్థికంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ మాట్లాడుతూ...ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నాగిరెడ్డిపేట మండలంలో పంటలు,రోడ్లు,పోచారం ప్రాజెక్టు సైతం నష్టం జరిగిందన్నారు.పంట నష్టం జరిగిన నాగిరెడ్డిపేట్ మండల ప్రాంతాన్ని పరిశీలించకుండా సీఎం రేవంత్ రెడ్డి తాడ్వాయి మండలానికి వచ్చివెళ్ళాడని, విహారయాత్రకు వచ్చి వెళ్ళినట్టుగా తన పర్యటన ముగించుకొని వెళ్లాడని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మండిపడ్డారు.అకాల వర్షంతో పంజాబ్ రాష్ట్రంలో రైతులు తీవ్రంగా నష్టపోతే ఎకరానికి 30 వేల,,రూపాయలు ప్రకటించిందన్నారు. తెలంగాణలో వ్యవసాయానికి ఖర్చు ఎక్కువ కాబట్టి ఎకరానికి 50,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.పరిశ్రమలకు చిన్న నష్టం వస్తే వేల,,కోట్ల రూపాయలు సబ్సిడీ ఇస్తారని,24 గంటలు కష్టపడిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి,రేవంత్ రెడ్డి 50,000 ఇవ్వడానికి ఏమైందని అడుగుతున్నానన్నారు. రైతులు తలుచుకుంటే మంచి మంచి ప్రభుత్వాలే కూలిపోతాయని తెలిపారు.పోచారం ప్రాజెక్టు ఉన్నది నాగిరెడ్డిపేట మండలంలో పటేల్ చెరువు కొట్టుకుపోయింది.నాగిరెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాలలో పంటలు నీటి మునిగితే తాడువాయి మండలానికి సీఎం రేవంత్ రెడ్డి వెళ్లి ఏం చేశారని నాగిరెడ్డిపేట్ మండల రైతులు కనిపించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులు గమనించాలి రైతుల తరపున ఏపార్టీ,ఏ నాయకుడు పోరాటం చేస్తున్నాడని,ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అమెరికాలో ఉండడానికి ఓట్లు వేశారని మండిపడ్డారు.ఏమన్నా అంటే కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఢిల్లీలో ఉన్నారని అంటారు.ఫోన్ కాల్ చెక్ చేస్తే అమెరికాలో ఉన్నట్లు తెలుస్తుందినీ తెలిపారు.నాగిరెడ్డిపేట్,ఎల్లారెడ్డి,రాజంపేట,లింగంపేట్ మండలాల రైతులకు అకాల వర్షాల వల్ల తీవ్ర నష్టం జరిగిందని ఎకరానికి 50,000 ప్రకటించాలని డిమాండ్ చేశారు.దీనితో పోలీసులు ఆర్డీవో ప్రార్థ సింహారెడ్డితో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్కు ఫోన్లో మాట్లాడించగా వారం రోజుల్లో పంట నష్టం జరిగిన రైతులకు ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో రాస్తారోకోని విరమించారు.రాస్తారోకోను స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్, ఎల్లారెడ్డి ఎస్సై మహేష్,లింగంపల్లి ఎస్సై దీపక్ కుమార్ల ఏలాంటి అల్లర్లు జరగకుండా కట్టుదిట్టంగా పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు బొల్లు నరసింహారెడ్డి,మాజీ జెడ్పిటిసిలు మనోహర్ రెడ్డి,జయరాజ్,మాజీ ఎంపీపీ దివిటి రాజదాస్,మండల టిఆర్ఎస్ అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య,నాయకులు మోతే శ్రీనివాస్, దుర్గారెడ్డి,సంతోష్ గౌడ్,పుప్పాల నారాయణ, దుర్గేష్, నాగేశ్వర్ రెడ్డి, కాంతారెడ్డి,దారబోయిన కృష్ణ,ఫరీద్,రాజి రెడ్డి,నరేష్,సంతోష్ గౌడ్, హనుమంత్ రెడ్డి,దుర్గా రెడ్డి,రామకృష్ణ,కుంటోల్ల యాదగిరి,మిద్దె బాబురావు,నరేందర్ రెడ్డి వివిధ మండలాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## మహిళా కాంగ్రెస్ నగర అధ్యక్షురాలుగా నియామకమైన సందర్భంగా అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్!

**కరీంనగర్ సెప్టెంబర్22 (జనం సాక్షి ):**
మహిళా కాంగ్రెస్ నగర అధ్యక్షురాలుగా నియామకమైన సందర్భంగా.. మంత్రి బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. త్వరలోనే 66 డివిజన్లో డివిజన్ కమిటీలు వేస్తానని వచ్చే స్థానిక ఎన్నికలలో మరియు కార్పొరేషన్ ఎన్నికలలో మహిళా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని విన్నవించుకోవడం జరిగింది.

## గుడుంబా కాస్తున్న వ్యక్తులపై పోలీసుల దాడి..

**గంభీరావుపేట సెప్టెంబర్ 22 (జనంసాక్షి ):**
గంభీరావుపేట మండలం కేంద్రంలోని గజ సింగవరం గ్రామంలో ముచ్చ లక్ష్మయ్య, ముచ్చ సరోజను అను ఇద్దరు గజ సింగవరం గ్రామ శివారులో ఒక గుడిసెలో గుడుంబా కాస్తున్నారు అని నమ్మదగిన సమాచారం రాగా ఎస్సై అనిల్ కుమార్ తన సిబ్బందితో దాడి చేయగా గుడిసెలో లక్ష్మయ్య ,సరోజన గుడుంబాకాస్తూ దొరికినారు వారి వద్ద రెండు లీటర్ల నాటు సారాను మరియు 20 లీటర్ల బెల్లం పానకం, స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయనైనదని ఇట్టి దాడిలో ఎస్సై పి.అనిల్ కుమార్ మరియు సిబ్బంది బాలశ్రీనివాస్, అనిల్, సాయి రామకృష్ణ, వెంకటేష్, వేణు లు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు 'సరస్వతి' విద్యార్థులు

**రామడుగు(జనంసాక్షి):**
రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ఇంటర్ డిస్ట్రిక్ట్ అండర్%-14 తైక్వాండో పోటీల్లో సత్తాచాటి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన పోటీల్లో పెద్దిగారి మణిక్రాంత్, రేగూరి శ్రీహాపిని గోల్డ్ మెడల్స్ సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను సోమవారం స్కూల్ లో అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, తైక్వాండో కోచ్ చింతలతాడెం శరత్ పాల్గొన్నారు.



# సంస్థ అభివృద్ధిని పక్కన పెట్టి..



- నిధుల వివరాలు వెల్లడించకుండా..
- లాభాల్లో వాటా ప్రకటనపై ఎఐటీయూసీ అసంతృప్తి..
- సింగరేణి భవన్‌లో జరిగిన సమావేశంలో యాజమాన్యం వైఖరి..
- దసరా పండుగ తర్వాత కార్మికుల సమస్యలు చర్చించేందుకు నిర్ణయం..
- ఎఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య వెల్లడి..

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణిలో గత ఏడాది సంస్థ అభివృద్ధి కోసం పక్కనపెట్టిన రూ.2289 కోట్లను దేని కోసం ఖర్చు చేశారని, ప్రస్తుతం 34శాతం లాభాల్లో వాటా ప్రకటనకు ముందు పక్కకుపెట్టిన 4034 కోట్ల రూపాయలు దేని కోసం ఖర్చు పెడుతారని ఎలాంటి వివరాలు తెలుపకుండ యాజమాన్యం గుర్తింపు సంఘంతో చర్చించకుండా లాభాల్లో వాటా ప్రకటన రాష్ట్ర ప్రభుత్వంతో చేయించడం సరైన విధానం కాదని, దీనిపై గుర్తింపు సంఘం (ఏఐటియుసి) యాజమాన్యం వైఖరిపై నిరసన వ్యక్తం చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు.సోమవారం హైదరాబాద్లో జరిగిన లాభాల్లో వాటా ప్రకటన అనంతరం సింగరేణి భవన్‌లో యాజమాన్యంతో గుర్తింపు సంఘం నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణికి 2024బి25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లాభాలను ప్రకటించడంలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19న సింగరేణి వ్యాప్తంగా అన్ని డివిజన్లలో ఉన్న జిఎం ఆఫీసుల ముందు పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగిందని,ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరై ధర్నాలో నిరసన తెలియజేయడం ద్వారా కార్మికులలో ఉన్న వ్యతిరేకతను గ్రహించి ప్రభుత్వం యాజమాన్యం గుర్తింపు కార్మిక సంఘం నాయకులతో చర్చించటానికి సానుకూలంగా స్పందించడం వలన సెప్టెంబర్ 20 న ముఖ్యమంత్రిని కలవటం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో సింగరేణికి వచ్చిన లాభాలను ప్రకటించడంతో పాటుగా సింగరేణిలో ముఖ్యమైన సమస్యలు కార్పొరేట్ మెడికల్ బోర్డు సమస్య, సొంత ఇంటి పథకం అమలు చేయాలని, సింగరేణిలో నూతన ప్రాజెక్టులను తీసుకోవడం గురించి, మారుపేర్ల సమస్య,పెర్క్స్ మీద టాక్స్ చెల్లించడం గురించి మొదలగు సమస్యల మీద ముఖ్యమంత్రి గారితో మాట్లాడటం జరిగిందని, కాని ఆ సందర్భంలో ముఖ్యమంత్రి అన్ని సమస్యలు విని సానుకూలంగా స్పందించి ఈ విషయాలపై ముఖ్యంగా కంపెనీ లాభాల గురించి ఉపముఖ్యమంత్రి తో సంస్థ చైర్మన్‌తో సాయంత్రం వెళ్లి మాట్లాడండి అని నేను వాళ్లకి సూచన చేస్తానని చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. శనివారం సాయంత్రమే ఉపముఖ్యమంత్రిని చైర్మన్‌తో కలిసి ఈ సమస్యలపై మాట్లాడటానికి ప్రయత్నం చేసిన యూనియన్ నాయకులను తప్పుదోవ పట్టించి శనివారం ఆదివారం చర్చలు జరపకుండా సోమవారం రోజు 22వ తేదీన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఏకపక్షంగా కంపెనీకి వచ్చిన లాభాల్లో నుంచి 4034 కోట్ల రూపాయలు ఫ్యూచర్ ప్రాజెక్టుల కోసం కేటాయిస్తున్నామని, కేవలం 2360 కోట్ల రూపాయలు మాత్రమే గత ఆర్థిక సంవత్సరానికి లాభాలు వచ్చిందని ప్రకటించడం, అందులో 34 శాతం వాటాను ప్రకటించడం జరిగిందని ఆయన అన్నారు, 2023-24 ఆర్థిక సంవత్సరంలో సంస్థకు వచ్చిన లాభాలలో 2289 కోట్ల రూపాయలు ఫ్యూచర్ ప్రాజెక్టుల కోసం తీసిన యాజమాన్యం ఈ సంవత్సరం అనగా 2024 బి25 ఆర్థిక సంవత్సరానికి ?4,034 కోట్ల రూపాయలు ఫ్యూచర్ ప్రాజెక్టులను తీయడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు.

గత సంవత్సరం తీసిన 2289 కోట్ల రూపాయలను ఎక్కడ ఖర్చు పెట్టారో తెలప కుండ మరియు ఈ సంవత్సరం కూడా 4034 కోట్ల రూపాయలు ఎక్కడ ఖర్చు పెడతారో వివరణ ఇవ్వకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని,ఈ నిర్ణయంపై గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి తీవ్రంగా నిరసన వ్యక్తం జేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కార్మికుల సమస్యల పరిష్కారం గురించి అడుగగా దసరా పండుగ తర్వాత చర్చించేందుకు యాజమాన్యం అంగీకరించిందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో సంస్థ సి అండ్ ఎండి బలరాం, ఇతర అధికారులు, గుర్తింపు సంఘం (ఏఐటియుసి) అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిరియాల రంగయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు కే.సారయ్య, కందికట్ల వీరభద్రయ్య, వై.వి.రావు, మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్, కేంద్ర కార్యదర్శులు అక్బర్అలీ, వంగ వెంకట్, బ్రాంచి కార్యదర్శులు షేక్ బాజీసైదా, సలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, ఎస్.తిరుపతి, జీగురు రవీందర్, వై. రాంగోపాల్, రమణ మూర్తి, నాయకులు రంగు శ్రీను, ఎస్.వెంకట్ రెడ్డి, బోగ సతీష్‌బాబు, గండి ప్రసాద్, డి.టి రావు, నాయకులు కొట్టే కిషన్‌రావు, మోత్కూరి కొమరయ్య, సుదర్శన్, క్రాంతి, రాంనర్సయ్య, రంగు శ్రీనివాస్, కాంటాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి, బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### అదనపు కలెక్టర్ డి.వేణు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 22(జనంసాక్షి) :** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.దుబ్బలపల్లి గ్రామ పంచాయతీ భవనాన్ని సర్వే నెంబర్ 8 గ్రామానికి దూరం కాకుండా సర్వే నెంబర్ 225 లో గ్రామ ప్రజలకు సౌకర్యవంతంగా నిర్మించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పంచాయతీ రాజ్ ఇంజనీర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన సంకేత్ కుమార్ తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన బొబ్బిలి సత్యనారాయణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ పిచ్చి చెట్లను తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపిడిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.సుల్తానాబాద్ పట్టణం జవహర్ నగర్ కు చెందిన కీర్తి సరిత తనకు దివ్యాంగుల కోటా క్రింద అటెండర్ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధీ సొసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## మృతిని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి,సెప్టెంబర్ 22(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణంలోని కొంతం వాడ చెందిన కొంతం శ్రీకాంత్ సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా కొంతం శ్రీకాంత్ పార్థివ దేవానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం, వారి అంతిమయాత్రలో కూడా పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 27 లోపు క్రిస్టియన్ నిరుద్యోగ యువత ప్లంబర్ కోర్సు గడువు

### జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జె.రంగా రెడ్డి

**పెద్దపల్లి,సెప్టెంబర్ 22(జపంసాక్షి) :** సెప్టెంబర్ 27 లోపు క్రిస్టియన్ నిరుద్యోగ యువతకు ఉచితంగా ప్లంబర్ కోర్సు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జె.రంగా రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ ఆదేశాల మేరకు,నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, ఎస్.సి.సి.ఎల్, స్కూల్ బిల్డింగ్ , ఎన్టిపిసి గోదావరిఖని ద్వారా నిరుద్యోగ క్రిస్టియన్ మైనారిటీ యువతకు 90 రోజుల పాటు ప్లంబర్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని అన్నారు. ఏదైనా ప్రభుత్వ రంగ సంస్థలలో పైన తెలిపిన ప్లంబర్ కోర్సు లో ఇంతకుముందు శిక్షణ తీసుకొని ఉన్నవారు అర్హులు కారని , ఇతర వివరాలకు ఫోన్ నెంబర్లు 9963313318 లేదా 9000294176 నందు సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



**పెద్దపల్లి,సెప్టెంబర్ 22 (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. రామ రామ రామ ఉయ్యాలో , రామనేసి రామ ఉయ్యాలో ఒక్కేసి పువ్వేసి చందమామ ఏడు జాములయ్య చందమామ,ఉత్సవ శోభను సంచరించిన గ్రామాలు. ఆదివారం నుండి ప్రారంభమైన బతుకమ్మ పండుగ తొమ్మిది రోజులపాటు తీరొక్క పూలతో బాలికలు మహిళలు ఆటపాటలతో, జానపద గీతాలతో హోరెత్తనించ నున్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో తీరుకోపూల తో బతుకమ్మను అలంకరించి గౌరమ్మను పూజిస్తూ రోజోక తీరు నైవేద్య సమర్పిస్తారు. తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ బతుకమ్మను ప్రతి రోజు అర్ధరాత్రి వరకు ఆటపాటలతో గ్రామాలలో, పట్టణాలలో సందడి చేయనున్నారు.